17 వ వార్షికోత్సవం
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
ఆదివారం | 24 మార్చి 2024 | పేజీలు11

## నారా భువనేశ్వర్‌కి ఘనవీడ్కోలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
జిల్లా పరిధిలోని గూడూరు సర్వేపల్లి నిజం గెలవాలి కార్యక్రమాన్ని చేపట్టి తిరుగుపైనమైన నారా భువనేశ్వరికి ఘన వీడ్కోలు లభించింది. శనివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.



## వేసవి కాలంలో
### మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్త వహించండి

**నగర కమీషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర శివారులోని కల్వకుంట జలాశయాన్ని కమిషనర్ డా.జె.అరుణ శని వారం ఉదయం పరిశీలించారు. వేసవి దృష్ట్యా జలా శయంలో నీటి నిల్వ, ప్రస్తుతం సరఫరా తీరు తదితర అంశాలపై ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ అధికా రులతో సమీక్షించారు. మిగతా 2లో



## తెప్పపై శ్రీ మలయప్పస్వామి అభయం

**తిరుమల మేజర్ న్యూస్**
తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల్లో నాలుగో రోజు శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు తెప్పపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, . ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కడంలో ఎలాంటి అభివృద్ధి లేదు



**జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి**

**పెళ్లకూరు మేజర్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు వేసిన సంక్షేమ పథకాల నగదుని మహిళల ఖాతాల్లో బటన్ నొక్కి వేయడం ద్వారా ఎలాంటి అభివృద్ధి లేదని జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు

మిగతా 2లో

## ఏపీపీజి ఇసెట్ ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఏపిపిజిఇసెట్-2024 షెడ్యూల్ ను శనివారం ఎస్వీయు ఉపకులపతి, సెట్ ఛైర్మన్ ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న వివిధ దినపత్రికల ద్వారా ఏపిపిజిఇసెట్-2024 నోటిఫికేషన్ ప్రకటన వెలువడిందన్నారు.

మిగతా 2లో

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో కోలాహలంగా సాంప్రదాయ దినోత్సవం

3లో..

## మోడల్ కోడ్‌ను కట్టుదిట్టంగా అమలు చేయండి

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరుకలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం జరిగిందని తప్పనిసరిగా మోడల్ కోడ్ అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి శనివారం ఎంపీడీవోలు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలు సమయంలో ప్రవేట్ ఆస్తులలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న ప్రచార సామాగ్రికి అనుమతి ఉంటుందని, అయితే శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్న ప్రచార సామాగ్రికి అనుమతి వుండదని కోడ్ అమలు చేయాలనీ అన్నారు. మోడల్ కోడ్ అమలులో ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అయితే ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన ప్రదేశాలలో పెట్టడానికి వీలులేదని ఈ విషయంలో మోడల్ కోడ్ అమలు చేయాలని అన్నారు.

## అమ్మా....మీ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

**ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి... ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు**

**కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్** సార్వత్రిక ఎన్నికలు 2019 నందు రీపోల్ జరిగిన చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండల పరిధిలోని పులివర్తి వారి పల్లి గ్రామాన్ని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ తనిఖీ చేసి రీ పోల్ కు కారణాలు తెలుసుకుని, ఈ దఫా సార్వత్రిక ఎన్నికలు 2024 నందు ఎట్టి పరిస్థితుల్లో రీ పోల్, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల నిర్వహణకు ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లు, సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో విఘాతం కలిగించే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగతా 2లో

## పులివర్తి నాని కారుకు ప్రమాదం



వివరాలు 2 లో



## వరుస చోరీలు చేస్తున్న ముద్దాయి అరెస్ట్



**నాయుడు పేట (మేజర్‌న్యూస్):** నాయుడు పేట పరిసర ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా వరుసగా చోరీలు చేస్తున్న ముద్దాయిని నాయుడు పేట పోలీసులు చాకచక్యంగా వలపన్ని శుక్రవారం నాడు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు నాయుడు పేట డిఎస్పి పర్యవేక్షణలో నాయుడు పేట అర్బన్ సీఐ వి శ్రీనివాసులు రెడ్డి నాయుడు పేట సబ్ ఇన్స్పెక్టర్ కే గోపీనాథ్ మరియు వారి సిబ్బంది క్రైమ్ పార్టీగా ఏర్పడి వరస దొంగతనాలు చేస్తున్న దొంగ ను పట్టుకున్నారు. నాయుడు పేట పట్టణంలోని జాతీయ రహదారి పై ఉన్న మల్లం జంక్షన్ వద్ద శుక్రవారం ముద్దాయిని గుర్తించి అరెస్టు చేశారు ఈ సందర్భంగా నాయుడు పేట సిఐబి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన కావడి సోమశేఖర్ సన్నాఫ్ లేట్ కృష్ణ అనే వ్యక్తి మదన పల్లి లోని చంద్ర కాలనీకి చెందిన వాడని ఇతను గతంలో 2016 నుంచి 2018 వరకు సుమారు 15 దొంగతనాలు నిర్వహించి మదనపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడి రెండు సంవత్సరముల జైలు శిక్షను అనుభవించాడని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత పాత అలవాట్లు మానుకోక 2021 నుంచి మూడుసార్లు పీలేరు జైల్లో ఒకసారి మదనపల్లి జైల్లో సెక్షను అనుభవించాడని అయినా ఇతనిలో ప్రవర్తన రాకుండా నాయుడు పేట సూళ్లూరుపేట గూడూరు తదితర ప్రాంతాల్లో వరుస దొంగతనాలు నిర్వహిం చడంతో ఇతనిపై గట్టిగా ముంచి ముద్దాయిని అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు. ఇతని నుంచి బంగారు ఉంగరం సాదా లాకెట్టు నాయు డుపేట లో జరిగిన దొంగతనానికి సంబంధించినవి మరియు రెండు బంగారు ఉంగరాలు రెండు బంగారు చైన్లు సూళ్లూరుపేట పరిధిలో జరిగిన దొంగతనం మనకు సంబంధించినవి మరియు గూడూరు పరిధిలో దొంగతనానికి సంబంధించిన బంగారు ఉంగరాలు చైన్ లు స్వాధీనం చేసుకున్నామని నాయుడుపేట పట్టణ సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముద్దాయిని అదుపులోకి తీసుకొని అతని ఆటను కట్టించడంలో విశేష కృషి చేసిన పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు

## వర్క్ షాప్‌లో జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నిర్వహించిన అభ్యర్థుల వర్క్ షాప్ విజయవాడ కన్వెన్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిదిగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ టికేయంపేట వైయస్సార్ పార్టీ మాజీ సర్పంచ్ గోవిందస్వామి, జీడీ నెల్లూరు యువ నాయకుడు శివప్రసాద్, నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జాతీయ ఎఫ్ఆర్‌టిఐలో సభ్యులుగా చేరండి

**మానవ హక్కుల సమాచార హక్కు చట్టం- 2005 లపై అవగాహన పెంచుకోండి**

**ఆ సంస్థ జాతీయ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళారెడ్డి పిలుపు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కుల, మత, లింగ, పార్టీ రహి త నీతి, నిజాయితీ సంస్థ జాతీయ ఎఫ్ఆర్‌టిఐ అని, అమరావతి కేంద్రంగా సమాచార హక్కు చట్టం- 2005 ,,హ్యూమన్ రైట్స్ పై అవగాహన కల్పిస్తున్న ఈ జాతీయసంస్థలో సభ్యులుగా చేరాలని తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ఆ సం స్థ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిమింటి చంద్ర కళా రెడ్డి పిలు పునిచ్చారు. శనివా రం ఆమె మీడియాతో మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వంతో కలిసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వి వరించారు. చట్టాలను తెలియ జేసీ చైతన్య పరుస్తా మన్నారు. 20 17 లో ప్రజా పోరాట యోధుడు స్వర్గీయ చేతన చే స్థాపించిన ఈ సంస్థ అంచెలు అంచెలుగా ఎదుగుతూ రాష్ట్రము, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి నీతి నిజాయితీ, న్యాయం కోసం పని చేస్తున్నదని తెలిపారు. లికుల, మత, లింగ, పార్టీ రహితంగా ఎఫ్ ఆర్టీఐ పనిచేస్తున్నదని స్ప ష్టం చేశారు. ఆర్టీఐనీ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని న్యాయవాదులు ,జర్నలి స్టు లు, మేధావులు,విద్యార్థులు యువత మహిళలు ముందుకు వచ్చి ఆర్టీఐ కమిటీలలో ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. సోషల్ సర్వీస్ విభాగంలో అవకాశం ఉన్న ప్రతిఒక్కరూ సేవ చేయాలని తద్వారా గుర్తింపు వస్తుందని,తనకు జాతీయ ,రాష్ట్ర స్థాయిలో పలు జిల్లాల్లో అనేక సమ స్యలను జాతీయ ఆర్టీఐ ద్వారా ప్రభుత్వంతో కలిసి పరిష్క రిం చామన్నారు మహిళ, యువజన, రైతు కూలీ, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ, కార్మిక, విద్యార్థి, మీడియా విభాగాలుగా సభ్యత్వం ఉందన్నారు.లిఫోరమ్ ఫర్ ఆర్టీఐలో చేరి సోషల్ వర్కర్‌గా పని చేయాలి అనుకొనే వారు 720 75 777 18 కి ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పలు విభాగా ల లో పనిచేసే వారి గుర్తింపు కోసం ఎఫ్ ఆర్ టి ఐ ఐడీ కార్డులు దోహద పడతాయన్నారు. జాతీయ ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర మ హిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్ర కళా రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు దాదాపు 20 మంది దాకా మేధావులు విద్యార్థులు యువత జర్నలిస్టులు మహిళలు ప్రజా స్వామ్యవాదులు జాతీయ ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర సంస్థలో చేరి పేర్లను నమోదు చేసుకున్నా రు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటానికి సమాచార హక్కు చట్టం 2005 మానవ హక్కుల పరిరక్షణ పై ప్రజలకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంలో సంస్థ ముందు వరుసలో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

## ఏటీపీజి ఇసెట్ ఆవిష్కరణ

2024 సంవత్సరానికి ఇంజనీరింగ్ ,ఫార్మసీ కోర్సుల్లో పి. జి. చేయదలచిన విద్యార్థులు ఎంట్రన్స్ రాయాల్సి ఉంటుందని, ఆ ఎంట్రన్స్ ఆన్లైన్ అప్లికేషన్లు ఈనెల 23 నుంచి ఏప్రిల్ 20 తేది వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఏపిపిజిఇసెట్-2024 కన్వీనర్ ఆచార్య టి.రమాశ్రీ మాట్లాడుతూ ఏపిపిజిఇసెట్-2024 13 కోర్సులకు గాను ఎంట్రన్స్ పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి 31 వరకు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు వెబిసైట్ ను చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం పాల్గొన్నారు.

## సమావేశాలు, ర్యాలీలకు అనుమతి తప్పనిసరి-ఎంపీడీవో శంకరయ్య



**కోట, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించరాదని ఎంపీడీవో శంకరయ్యపేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఫంక్షన్హాల్, ప్రార్థన మందిరాలు, మసీదులు, దేవాలయాలలో సమావేశాలు నిర్వహించు కోవడానికి పొందాల్సిన అనుమతులపై రాజకీయ పార్టీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ దృష్ట్యా వాహనాలు, లౌడ్ స్పీకర్లు, ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారానికి 24 గంటల ముందు ఆర్ఓ, కలెక్టర్,ఆర్డిఓకు నేరుగా లేదా సువిధ యాప్ ద్వారా అను మతులు పొందవచ్చు అన్నారు. అనుమతులు పొందకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. పం చాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, పవన్, సి బ్బంది ఉన్నారు.

**పొదలగుంటపల్లె పంచాయతీ**

## కార్యదర్శిగా ఫయాజ్

**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా ఫయాజ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న అశోక్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోవడంతో అప్పటి నుంచి కందూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి జైశంకర్ ఇన్చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలో కల్లూరు సచివాలయం1 లో పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పొదలగుంటపల్లెకు బదిలీపై వచ్చినట్టు ఆయన తెలిపారు.

# పేద ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు





**వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి**

**సోమల,మేజర్ న్యూస్:** పేద ప్రజల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించారని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు,ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీ యం.వడ్డిపల్లె,సి.వడ్డిపల్లెలో సర్పంచ్ జయరాంతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అర్హత ఒ క్కటే ప్రామాణికంగా ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఎలాంటి అవతవకలకు వీలు లేకుండా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలిపారు. నవ రత్నాల పథకాలతో ప్రతి పేద వాణి నొములో ఆనందం చూ శారని ఇచ్చిన మాట నిలుబెట్టుకొని నేడు సగర్వంగా మీ వద్దకు వచ్చి మమ్మల్ని మళ్లీ ఆశీర్వదించి పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పంచాయతీ నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాత, మాజీ ఎంపీటీసీ సభ్యులు రంగనాయకులు, సచివాలయ కన్వీనర్ సిద్దయ్య,సీనియర్ నేత ఉప్పరోళ్ల మణి,నాగేంద్ర రెడ్డి, పాపయ్య,విజయ కుమార్,గోపాల్, చంద్ర,శంకర, షావలీ ,వైసీపీ సోషల్ మిడియా కో కన్వీనర్ షేక్ బాషా పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

## అమ్మా....మీ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి



శనివారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో రీపోల్ జరిగిన పోలింగ్ కేంద్రం పులివర్తి వారి పల్లి పోలింగ్ కేంద్ర గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రం ఎంపీపీ పాఠశా లను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లా డుతూ మహి ళలకు అవగాహన కల్పిస్తూ అమ్మా... ఓటు వేయడం మన హక్కు అని, ఓటు హక్కును తప్పక వినియోగించుకోండి అ ని సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి అర్హులైన ప్రతి ఓటర్ కు ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు అన్ని సదు పాయాలు కల్పించడం జరుగు తోందని, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని, జిల్లా యంత్రా ంగం అన్ని విధాలుగా ఎన్నికల ప్రశాంత నిర్వహణకు చ ర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా, తగినంత పోలీస్ బ ందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రానున్న సా ర్వత్రిక ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు చో టు చేసుకోకుండా,రీ పోల్ కు తావు లేకుండా కేంద్ర బల గాలు, రాష్ట్ర పోలీస్ బలగాలు, మైక్రో అబ్జర్వర్ ఏర్పాటు, వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లతో, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పిఎస్ సంఖ్య వివరాలను, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ర్యాంపు, త్రాగు నీరు, మరుగుదొడ్లను పరిశీ లించారు. అనంతరం కే. ఒడ్డేపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరి శీలించారు. ఆర్డీఓ తిరుపతి నిశాంత్ రెడ్డి, తాశిల్దార్ వాణిశ్రీ, బిఎల్ఓ, ఇతర అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## పులివర్తి నాని ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొట్టింది. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో జరిగే సార్వత్రిక ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరు కావడానికి విజయవాడ వెళ్తున్న పులివర్తి నాని కా రుని గుంటూరు వద్ద టిప్పర్ ఢీ కొనడం జరిగింది. ఈ ప్రమాదంలో పులివర్తి నానితో పాటు కారులో ఉన్న అందరూ సురక్షితంగా బయటపడ్డారు. కార్యకర్తలు, నాయకులు ఎవ్వరూ అధైర్యపడవద్దని క్షేమంగా ఉన్నానని ఆయన చెప్పారు.

## బటన్ నొక్కడంలో ఎలాంటి అభివృద్ధి లేదు : వేలూరు

.మండలంలోని బంగారమ్మపేట సచివాలయం పరిధిలో తెలుగుదేశం పార్టీ ఇంటిటా ప్రచార కార్యక్రమం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి , స్థానిక సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బంగారమ్మపేట పంచాయతీ అభివృద్ధి జరిగింది అంటే అది గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని వారు తెలిపారు.పంచాయతీలో ఉన్న ఎస్సి బిసి వర్గాల ప్రజలకు గత ప్రభుత్వంలో సబ్సిడీ ద్వారా ఎస్సి బిసి కార్పొరేషన్ లోన్ ఇచ్చి ఎంతో మంది బాగు పడ్డారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులను ప్రక్క ద్రోవ పట్టించి ఎస్సి బిసి మైనారిటీ వర్గాల ప్రజలకు నాశశం చేసారని వారు మండిపడ్డారు. బటన్ నొక్కి వేసిన నగదు రెండు రోజులకే ప్రభుత్వం మద్యం షాపులోకి వెళ్తుందని వారు తెలిపారు.ఈ వైసీపీ సైకో ప్రభుత్వంలో ఎవరు బాగుపడలేదని ,రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పిలుపు నిచ్చారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలో టీడీపీ బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ని అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు. ప్రతి గడపకు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గడపలో అంది ంచారు. మండల అధ్యక్షులు సంచి కృష్ణ య్య ఉమ్మడి నెల్లూరు సర్పంచ్ సంఘం అధ్యక్షులు కంద మూడి శివ కుమార్,టీడీపి సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, నూతల పాటి ప్రసాద్ నాయుడు, పేరం మధు నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, తాళ్ల యు గంధర్ గౌడ్,వేలూరి రమణయ్య,సిద్దలయ్యానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండా కాలంలో

# తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి.... తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**ఎండా కాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రజ లకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపట్టాలి అని, ఉపాధి హామీ పథకం పనుల్లో ఎస్సీ ఎస్టీ కుటుంబాల కవరేజీ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుండి సిఎస్ కేఎస్ జవహర్ రెడ్డి పలు జిల్లాల కలెక్టర్లతో ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు, ఉపాధి హామీ పథకం కార్యక్రమం ద్వారా కూలీలకు ఉపాధి పని దినాలు కల్పించడం వంటి పలు అంశాలపై సమీక్షించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి నివారణ కొరకు కంటింజెంట్ ప్రణాళికలు సిద్ధం చేశామని, బోర్ల ఫ్లషింగ్ 203, డీపెనింగ్ కొరకు 456 ప్రతిపాదనలు 72.31లక్షలకు పంపడం జరిగిందని అని, ఉపాధి హామీ పథకం అమలు లక్ష్యాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఎండాకాలంలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు అధికారులు పక్కా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. పట్టణాలలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తిగా నింపేలా, మల్టీ విలేజ్, హ్యాబిటేషన్ డిస్ట్రిబ్యూషన్ సిపిడబ్ల్యు స్కీమ్స్ ను నింపాలని, అలాగే జూన్ 31 వరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, బోర్లు ఫ్లషింగ్, రిపేర్లు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 15 వ ఆర్థిక కమిషన్ ద్వారా నిధులు విడుదల అయిన వాటిని వినియోగించాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నందు కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని, సరాసరి వేతనం మెరుగ్గా అందేలా, ఎస్సి,ఎస్టీ హ్యాబిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికా బద్ధంగా అర్హులైన అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, అమృత్ సరోవర్, హార్టికల్చర్ తదితర 14 రకాల పనులపై ప్రణాళికలు సిద్ధంగా ఉన్నవాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పథక సంచాలకులు, డ్వామా శ్రీనివాస రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడుకోవాలి



మాట్లాడుతున్న డా.జగపతి రామయ్య

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా ప థకం చివరి రోజు ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నీటి ప్రాముఖ్యత గురించి నినాదాలు తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థులకు వకృత్వపు పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం వందన సమర్పణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళా శాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య విచ్చేశారు. వ్యవ సాయ కళాశాల అసోసియేడిన్ డాక్టర్ జి ప్రభాకర్ రెడ్డి కళాశాల బృంధం విద్యార్థులు నీటి ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. అలాగే ఆదర్శ రైతులైన అయ్యప్ప నాయుడు గారు మరియు దామోదర నాయుడు ప్రపంచ జల దినోత్సవం గురించి ప్రసంగి ంచా రు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికా రులు డాక్టర్ వి. ఎల్.ఎన్. రెడ్డి, డాక్టర్ ఎన్వి సరళ డా క్టర్ జి.పి లీలావతి,డాక్టర్ ఎన్. వాణి, డాక్టర్ పి. గణే ష్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొ న్నారు.

## కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**సోమల, మేజర్‌న్యూస్:** వడదెబ్బ తగలకుండా కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్ఓఅమర్నాథ్ సూచించారు. మండలంలోని అడుసుపల్లిలో శనివా రం వైద్య శిబిరం నిర్వహించారు. కూలీలకు వెళ్లేవారు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేయాలని సూచించారు. పలువురు రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రోజా, గీత పాల్గొన్నారు.



కూలీలకు సూచనలు ఇస్తున్న వైద్యులు

## జీడి నెల్లూరులో మహిళా ఓటర్లే ఆధిక్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగా కేటాయించబడింది. నియోజకవర్గంలోని వెదురు కుప్పం, కార్వేటి నగరం, శ్రీ రంగరాజు పురం, పాలసముద్రం, గంగాధర నెల్లూరు, పెనుమూరు మండలాలతో కూడుకుని ఉద్భవించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఓటర్లు అధిక సంఖ్యలో మహిళా ఓటర్లే ఉండడం విశేషం. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 255 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మార్చి నెలలో విడుదల చేసిన ఓటర్ జాబితా ప్రకారం నియోజకవర్గంలో రెండు లక్షల నాలుగువేల ఆరు వందల అరవై తొమ్మిది మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు ఒక లక్ష 1697 మంది ఓటర్లు ఉండగా, మహిళలు ఒక లక్ష 2966 మంది ఓటర్లు ఉన్నారు. అనగా నియోజకవర్గంలో మహిళా ఓటర్లు 1269 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ట్రాన్స్ జెండర్ ఓటర్లు 6 మంది, సర్వీస్ ఓటర్లు 475, పిడబ్ల్యూడి ఓటర్లు 3583, 18 నుండి 19 ఏళ్ల వయసు గల ఓటర్లు 4641 మంది, సీనియర్ సిటిజెన్లు 2763 మంది ఓటర్లు ఉన్నారు. మండలాల వారిగాలివెదురు కుప్పం మండలంలో 41 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 36వేల 131 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 18132 మంది, మహిళలు 17996 మంది ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్ జెండర్ లకు మూడు ఓట్లు ఉన్నాయి. కాగా విధులకు మండలంలో 136 మంది పురుష ఓటర్లు అధికంగా ఉన్నారు.లికార్వేటి నగరం మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండలంలో 35084 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17250 మంది పురుష ఓటర్లు,17834 మంది మహిళా ఓటర్లు. కార్వేటి నగర్ మండలంలో 584 మంది మహిళ ఓటర్లు అధికంగా ఉన్నారు.లిపెనుమూరు మండలంలో 42 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 32500 మంది ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 16176 మంది, మహిళా ఓటర్లు 16323 మంది, ట్రాన్స్ జెండర్ ఒకరు ఉన్నారు. కాగా పెనుమూరు మండలంలో 147 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.లిగంగాధర నెల్లూరు మండలంలో 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండలంలో 53891 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 26861 మంది, మహిళా ఓటర్లు 27029 మంది, ట్రాన్స్ జెండర్ కు ఒక ఓటు ఉంది. అనగా మండలంలో 168 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు,లిశ్రీరంగరాజపురం మండలంలో 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 29241 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 14477 మంది పురుష ఓటర్లు, 14763 మంది మహిళా ఓటర్లు, ఒక ట్రాన్స్ జెండర్ ఓటు ఉంది. మండలంలో 286 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. లిపాలసముద్రం మండలంలో 23 పోలింగ్ కేంద్రాలు మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8801 మంది ఓటర్లు, 9021 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ మండలంలో 220 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. దీనిని బట్టి చూస్తే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో మహిళా ఓటర్లు కీలకంగా ఉన్నారని తెలుస్తోంది.

## ఎరువుల దుకాణ డీలర్లు ఎన్నికల నిబంధనలు పాటించాలి

### సహాయ సంచాలకులు శివకుమార్



మాట్లాడుతున్న సహాయ సంచాలకులు శివకుమార్

**సోమల,మేజర్ న్యూస్:**మండలంలోని ఎరువుల దుకాణ డీలర్లు ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎన్నికల నియమాలని నియమ నిబంధనలను తప్పక పాటించాలని పుంగనూరు సహాయ సంచాలకులు శివకుమార్ కోరారు. శనివారం మండల కేంద్రమైన సోమల రైతు భరోసా కేంద్రం1 నందు మండలంలోని 15 మంది ఎరువుల దుకాణ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ఎరువుల దుకాణం వద్ద రాజకీయ నాయకుల ఫోటో లు పార్టీ గుర్తులు పార్టీ రంగులు ఉండరాదని అదవిధంగా ఎరువులు ఇతర వస్తువులు అమ్మేటప్పుడు వాటిపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వాటిని తొలగించడం లేక వాటిపై రంగు పూసి అమ్మకాలు సాగించాలని కోరారు. నియమ నిబంధనలను అతిక్రమి ంచిన వారి వివరాలు తెలిస్తే లైసెన్సు రద్దు చేయడం ఎరువుల దుకాణం సీజ్ చేయడం కేసు నమోదు చేయడం జరుగుతుందని నియమావళిని అధిగమి ంచకుండా అనుకరిస్తూ అమ్మకాలు సాగించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పల్లి పట్టు తాలూకా గ్రామానికి చెందిన వెంకట సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వ ర స్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వ ంస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శతకళశాభిషేకం, ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మండలం కొటార్వేడు సచివాలయం పరిధి లోని కనీకాపురం, గుండ్ల హరిజన వాడ గ్రామ వాలంటీర్ మహేష్ వాలంటీర్ పోస్ట్ కు రాజీనామా చేస్తూ మండల ఎం పీడీవో లోకనాథం నాయుడుకు శనివారం రాజీనామా పత్రాన్ని ఎంపి డి ఓ అందజేశారు.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో

## ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్వాతంత్ర్య పోరాటయోధులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి ఉరికంబాన్ని ముద్దాడి, ఊయలలా స్వీకరించి 23 ఏళ్లకే స్వాతంత్ర్యం కోసం పోరాడి మరణించిన స్వాతంత్ర్య పోరాటయోధులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల ఆశయాలు అందరికి ఆదర్శం అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకుడు తరుణ్ కుమార్ మాట్లాడుతూ యువతలో త్యాగనిరతిని,స్వాతంత్ర్య కాంక్షను రగిలించి దేశం కోసం మృత్యువును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ యువతకి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కే తరుణ్ కుమార్,టి నాగార్జున్, సి మురళి, మరియు ఏ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో
# కోలాహలంగా సాంప్రదాయ దినోత్సవం


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** భారతీయ సంస్కృతి సంప్రదాయాల విలువను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 23 మార్చ్ 2024 న సాంప్రదాయ దినోత్సవం(ఎత్నిక్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్య సంస్థల అధినేత బి.సి.నాగరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ దినోత్సవం అనేది సంస్కృతులు మరియు సంప్రదాయాల వైవిధ్యం కోసం జరుపుకునే రోజు అని. ఇది యువ తరానికి వారి స్వంత సంస్కృతి మరియు చరిత్ర పట్ల ప్రేమ మరియు గౌరవాన్ని పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది అని తెలిపారు. మన దేశంలోని విభిన్న జాతులను ప్రతిబింబించేలా అనేక దృక్పథాలు, జీవన శైలి మరియు సంప్రదాయాలను కలిపి ఉంచే భిన్నత్వంలో ఏకత్వాన్ని వ్యక్తీకరించడానికి ఇది ఒక సందర్భమని తెలిపారు.కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ ఎత్నిక్ డే విద్యార్థులను వారి సంప్రదాయాలు మరియు సంస్కృతులతో తిరిగి కనెక్ట్ చేయడానికి సహాయపడుతుందని, అనాదిగా ఆచరించి, చివరికి మరచిపోయిన ఆచారాలు ఈ రోజున స్నేహితులతో కలసి పంచుకోవడానికి కలిగిన సందర్భమని తెలిపా రు. రోజూ కళాశాలకు ఆధునిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థినులు, ఈ రోజు సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు.విద్యార్థిని విద్యార్థులందరూ విభిన్న సంస్కృతులు ప్రతిబింబించేలా వస్త్రధారణతో కనువిందు చేశారు.విద్యార్థులు లుంగీలు, పంచెలతో అలరించగా, విద్యార్థినులు చీరకట్టుతో ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో మెహిందీ, వంటలు, రంగవల్లి పోటీలు నిర్వహించారు. అందరూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన క్యాట్వాక్, నృత్యాలు, ఫోటో సెషన్లు, సెల్ఫీలతో కళాశాల ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది.ఈ కార్యక్రమములో కళాశాల సీఈఓ ఎన్. సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా .ఎస్. సుధాకర బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా ఎస్ భాస్కరన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు.

### బూత్ లెవెల్ అవేర్నేస్
# గ్రూపులు ఏర్పాటు చేయండి
### ఎన్నికల అధికారి అదితిసింగ్


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి అదితిసింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**నియోజకవర్గ పరిధిలో ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్లు తమ పరిధిలో బూత్ లెవెల్ అవేర్నేస్ గ్రూపులను ఏర్పాటు చేయాలని, దీని వలన పోలింగ్ నిర్వహణ ప్రక్రియకు సహకారంగా వుంటుందని నియోజకవర్గ ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. శనివారం కచ్చిపి ఆడిటోరియంలో బూతు లెవెల్ అధికారులకు ఎన్నికల విధులు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ తిరుపతిలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ తప్పనిసరిగా తమ విధులు పక్కగా నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు అందరూ తాజా ఓటర్ జాబితా మేరకు తమ రిజిష్టర్లను అప్డేట్ చేయాలన్నారు. ముఖ్యంగా ప్రతి బి.ఎల్.ఓలు తమ పరిధిలో స్వీప్ యాక్టివిటి చేయాలన్నారు. బూత్ లెవల్ అవేర్నేస్ గ్రూపులను ఏర్పాటు చేయాలని సూచించారు. బి.ఎల్.ఓలు తమ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీలు చేపట్టాలని, ప్రజలకు ఓటు విలువపై అవగాహన కల్పించి పోలింగ్ నమోదు పెరిగేందుకు కృషి చేయాలన్నారు. పోలింగ్ నిర్వహించే సెంటర్లలో అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అని సరి చూసుకోవాలని, ఏవైనా తక్కువ అయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జరగబోవు ఎన్నికల్లో ఎలాంటి అలసత్వం లేకుండా సజావుగా సాగేందుకు ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఆఫీసర్లు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అదనపు రిటర్నింగ్ ఆఫీసర్, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహాసిల్దార్ వెంకటసూర్య నారాయణ రెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ట్రైనీ చంద్రమౌళి పాల్గొన్నారు.ဝ

### టిడిపి రాష్ట్రస్థాయి వర్క్ షాప్ లో
# నెలవల విజయశ్రీ


రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్న నెలవల విజయశ్రీ

**నాయుడుపేట,మేజర్‌న్యూస్:** రాబోవు 50 రోజులు 2024 ఎన్నికలు వ్యూహాల పై తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన విజయవాడ ఏ 1 కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నందు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులు మరియు నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేటర్ల వర్క్‌షాప్‌లో సూళ్లూరుపేట నియోజకవర్గ నుండి సూళ్లూరు పేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డా నెలవల వి జయ శ్రీ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కో ఆర్డినేటర్ అవధానం సుధీర్,పొలిటికల్ అడ్మనిస్ట్రేటివ్ కోఆర్డినేటర్ పెళ్లకూరు గోపాల్ కృష్ణ,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జడపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్, పార్ధ సారథి పాల్గొన్నారు.ဝ

### శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఔదార్యం

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని శ్యామ సుందర పురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఎస్దాని భార్య షేక్ జరీనాకు శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు అల్లం రమణయ్య చేతులమీదుగా 10 వేల రూపాయల చెక్కును అందజేశారు . ఈ సందర్భంగా అల్లం రమణయ్య మాట్లాడుతూ బాధితురాలు షేక్ జరీనకు అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రి ఖర్చులకు 10,000 రూపాయల చెక్కును అందజేసిన దాతలకు శిరిడి సాయి అక్షయ సేవా సమితి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య, ఆటో డ్రైవర్ షేక్ యస్ దాని, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్న దృశ్యం

### వేసవి కాలంలో
# మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్త వహించండి
### నగర కమీషనర్ డా. జె అరుణ


కల్వకుంట జలాశయాన్ని పరిశీలిస్తున్న కమీషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**నగర శివారులోని కల్వకుంట జలాశయాన్ని కమిషనర్ డా. జె అరుణ శనివారం ఉదయం పరిశీలించారు. వేసవి దృష్ట్యా జలాశయంలో నీటి నిల్వ, ప్రస్తుతం సరఫరా తీరు తదితర అంశాలపై ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం ఎంత ఉంది, ప్రస్తుతం రోజుకు ఎంత నీటిని వినియోగిస్తున్నారు. ఇంకా ఎన్ని రోజులకు సరిపడే నీటి నిల్వలు ఉన్నాయి. అనే అంశాలపై ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. జలాశయంలో ప్రస్తుతం 88 ఎంసీఎఫ్టీల నీరు నిల్వ ఉందని, మరో ఆరు నెలలకు సరిపోతాయని అధికారులు తెలిపారు. జలాశయంలోని నీటిని ప్రణాళిక బద్ధంగా వినియోగించుకోవాలని, వేసవిలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని కమిషనర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. జలాశయం పంప్ హౌస్ ను పరిశీలించారు. మోటార్ల రన్నింగ్ టైం, రికార్డులను తనిఖీ చేశారు. మోటార్లు, పంపుసెట్లు పక్కగా పరివేక్షించాలని, అవసరమైన మరమ్మత్తులను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. నీటి సరఫరాలో లీకేజీ లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా, లీకేజీలను వార్డు స్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. ఎంఈ గోమతి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఇరిగేషన్ ఏఈ భాస్కర్ రెడ్డి, నగర పాలక ఏఈలు పాల్గొన్నారు.

### ఎన్నికల నియమాలని ఉల్లంఘించి
# జగనన్న కాలనీల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జాచేస్తున్నారు
### మండల బి జె పి అధ్యక్షులు ఎం.కుమార్


మాట్లాడుతున్న ఎం.కుమార్

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం చిగరపల్లి రెవెన్యూ, పంచాయతీలో కొత్తపల్లి ప్రభుత్వ వైద్యశాల పక్కన గల 197 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులతో, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై కబాలకు కుట్ర పన్నుతున్నారు ఎన్నికల నియమావళిని ఉల్లంగించి ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్న వారి యొక్క అనైతిక విలువలను కొట్టొచ్చినట్టు కనబడుతుందని ఐరాల మండల భారత జనతాపార్టీ అధ్యక్షులు ఎం.కుమార్ పేర్కొన్నారు.కావున ఎన్నికల నియమాలని ఉల్లంఘించినారు తక్షణం అధికార పార్టీ నాయకులకు సహకరిస్తున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులపై, అధికార పార్టీ నాయకుల పై తక్షణం కఠిన చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన లిభారతీయ జనతా పార్టీ ఐరాల మండలం అధ్యక్షుడు ఎం కుమార్‌లి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం బిజెపి నాయకులు మండల ఉపాధ్య క్షులు బి ప్రకాష్, ఐరాల మండల ప్రధాన కార్యదర్శి కె. వి.రమణ, ఐరాల మండల కార్యదర్శి భాస్కర్ నాయు డు, మండల ఓబిసి అధ్యక్షుడు మనీ , మండల యువ మోర్చా అధ్యక్షుడు సి అశోక్, చిత్తూరు జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు మునీంద్ర చారి, చిత్తూరు జిల్లా ఓబీసీ కార్యదర్శి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల తీరుకు నిరసనగా ఖాళీ బిందెలతో నిరసన

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మహిళలు నాయకులు నిరసన ధర్నా నిర్వహించారు .నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ సతీమణి సంధ్యారాణి మాట్లాడుతూ .గత వారం రోజులుగా పట్టణంలో నీరు సక్రమంగా రావడం లేదని. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక వార్డుల్లో కాలువల శుభ్రం చేయడం లేదని. వీధిలైట్లు సంవత్సరాల తరబడి వెలగకపోయినా పట్టించుకోలేదని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రేపటిలోగా నిటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. ఈ నిరసనలో లీలావతి ,మట్టం శ్రావణి ,భారతి, సుబ్బమ్మ, శ్రీదేవి ,తదితరులు పాల్గొన్నారు. .


ఖాళీబిందెలతో నిరసన తెలపుతున్న మహిళలు

### చంద్రబాబు సమీక్షా సమావేశంలో పాల్గొన్న సత్యవేడు టీడీపీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో,ఎన్నికల్లో అనసూరించాల్సిన వ్యూహాలు,ఎన్నికల ప్రచారం, ప్రభుత్వం వైపల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం, సామజిక మధ్యామాల ద్వారా ప్రభుత్వం వైపల్యాలను ఎండగట్టడం,తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ప్రజలకు చేరువ చేయడం వంటి కీలక అంశాలపై నాయకులకు దిశా నిర్దేశం చేసే అంశాల పై జరిగిన అభ్యర్థుల వర్క్ షాప్లో సత్యవేడు నియోజకవ ర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆదిమూలం పాల్గొన్నారు


సమావేశంలో పాల్గొన్న ఆదిమూలం



## ఐదేళ్లు వైసిపి అరాచక పాలన చూశాం

### మండలంలో టీడీపీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన నారా భువనేశ్వరి

**వాకాడు, మేజర్‌న్యూస్:** ఐదేళ్లు వైసిపి అరాచక పాలన చూశామని ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి అన్యాయాన్ని ఎదుర్కొందామని, నిజాన్ని గెలిపించుకుందామంటూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో గుండె పోటుతో మృతి చెందిన పిడుగు వెంకట స్వామి కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ పార్టీ అండగా ఉంటుందని భువనేశ్వరి చెప్పారు. ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ వైసిపి బెదిరింపులకు భయపడవద్దని, ప్రజలకు మంచి జరగాలంటే అందరూ పోరాటానికి సిద్ధం కావాలని టిడిపి కార్యకర్తలకు ఆమె భరోసా ఇచ్చారు. ఆమె వెంట కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, బిల్లు చెంచు రామయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యు రాలు బత్తిన ప్రమీల, టీడీపీ నాయకులు కుంచం దయాకర్, దోసకాయల కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, బత్తిన పోలయ్య దువ్వూరు మధు రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, జనసేన పార్టీ నాయకులు శివ కుమార్, తదితరులు వున్నారు.

### రాళ్ళబూదుగూరులో

## కేంద్ర ఆర్మీ బలగాల ర్యాలీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదుగూరులో కేంద్ర ఆర్మీ బలగాలతో ర్యాలీని కుప్పం నియోజకవర్గ రూరల్ సీఐ ఈశ్వర్ రెడ్డి నేతృత్వంలో శనివారం మధ్యాహ్నం భారామతి ఫ్యాక్టరీ క్రాస్ నుండి రాళ్ళబూదుగూరు గ్రామంలోని ప్రధాన వీధులలో సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వి సుమన్ మాట్లాడుతూ ఎన్నికల జరగనున్న సందర్భంగా ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ఆర్మీ బలగాలతో ర్యాలీని నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాల్సి ఉంటుదని, ఈ నిబంధనలో సహకరించాలని తెలియజేశారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు, రాళ్ళబూదుగూరు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.




## వాహనాలపై రాజకీయ పార్టీల గుర్తులు ఉండరాదు

### - తనిఖీల్లో పట్టుబడితే కఠిన చర్యలు
### - జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనదారులు ఎటువంటి అనుమతి లేకుండా తమ వాహనాలపై రాజకీయ పార్టీల గుర్తులు, అభ్యర్థులకు సంబంధించిన ఫోటోలను కలిగి ఉండి వాహనాలు నడిపితే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ హెచ్చరించారు. ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తిస్తే ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కోడ్ ఉల్లంఘన..!



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల విగ్రహాలు పోస్టర్లు పెయింటింగ్స్ ముసుగులు వేయాలి. కానీ దానికి విరుద్ధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారులే కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలతో జరిగిన సమావేశం జరిపారు. ఈ సమావేశానికి అనేకమంది రాజకీయ నాయకులు పాల్గొన్నారు. వీరితోపాటు జిల్లాలో అధికారులు కలెక్టర్ కార్యాలయానికి వివిధ కారణాలతో వస్తుంటారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కూడా ఇదే ప్రాంగణంలో విధులు నిర్వహిస్తూ ఉంటారు. అయితే ఇప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన కలెక్టర్ కార్యాలయ ప్రధాన ముఖద్వారం వద్ద శిలాఫలకం బోర్డులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మంత్రుల పేర్లతో దర్శనమిస్తున్నాయి. అదే దారిలో వచ్చి వెళుతున్న అధికారులు ఎవరో శిలాఫలకానికి ముసుకు వేయకపోవడం బాధాకరం. వెంటనే అధికారులు పట్టించుకోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శిలాఫలకాలకు ముసుగులు వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరు గట్టు నగేష్ డిమాండ్ చేశారు. అలాగే దీనిపై సి విజిల్ యాప్, జిల్లా కమాండ్ రూంకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ఎన్నికలగా అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ దీనిపై చొరవ తీసుకొని నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## "చంద్రబాబుతోనే సంక్షేమ పథకాలు సాధ్యం"

### - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల సతీమణి ప్రతిమ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అభివృద్ధి చేయడం సాధ్యమని చిత్తూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్‌నాయుడు సతీమణి ప్రతిమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు రూరల్ మండల పరిధిలోని తాళంబేడు, చింతల గుంట గ్రామ పంచాయతిలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చేసారు. చిత్తూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌కు, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దుగ్గుమల్ల ప్రసాద్ రావులకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం, నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలకు జిల్లాలో ఉచితంగా బస్సు సౌకర్యం, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరును అందిస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా కూడా వారి చదువు కోసం వారికి విద్యా వసతి కల్పిస్తా మని చెప్పారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అలాగే ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి గృహ సదు పాయం కల్పిస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుకి ఓటు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువత నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులతో పాటు చిత్తూ రు కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షుడు శశికర్‌బాబు, మండల రైతు అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, అరుణ, రాజా, మోహన్, మదన్, మణి, రమేష్, నాగలక్ష్మి, అను, రేవతి, లతా, హరిబాబు చౌదరి, మేషాక్, సతీష్, సురేష్, నటరాజు రెడ్డి, లోకనాదరెడ్డి, రాజేంద్ర, లాజర్, వెంకటేష్ నాయుడు, అరుణ్, స్టాండ్లీ, అశోక్ నాయుడు, చిట్టి నాయుడు, మనోహర్, వాసు, కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సముచిత న్యాయం కావాలి

**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఉదయం 10 గంటలకు ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. గంగాధర నెల్లూరు నియోజక వర్గం పాచిగుంటకు చెందిన సుధాకర్ అనే ఈచర్ వాహన డ్రైవర్ చిత్తూరు నగరంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతన్ని అదే గ్రామానికి చెందిన డ్రైవర్ రఘు ఆటోలో పాచుకుంట గ్రామానికి తీసుకెళ్లాడు. కానీ గ్రామంలోని చెరువు అటవీ ప్రాంతం అంటూ పలుచోట్ల తిరిగి ఆలస్యంగా ఇంటి వద్దకు చేరుకోవడంతో కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొన ఊపిరితో ఉన్న అతన్ని తో గుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటన పైన మృతుని బంధువులు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. గతంలో పాత కక్షల కారణంగా మృతుడిని ఈచర్ వాహన యజమాని నాగరాజు చంపి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర విచారణ జరిపించాలని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు కోరారు. ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విశ్వనాద్ రెడ్డి పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.


ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న మృతిని కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు

## టీడీపీ వర్క్ షాపులో పాల్గొన్న టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి



**ఐరాల, మేజర్‌న్యూస్:** త్వరలో జరుగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆ పార్టీ అభ్యర్థులు తోపాటు పూతలపట్టు నియోజకవర్గం టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. శనివారం విజయవాడలో ఏ.కన్వెన్షన్ హాల్‌లో నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎమ్మెల్యే అభ్యర్థులతో తెలుగుదేశం పార్టీ వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాపులో పూతలపట్టు టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో పాటుగా ఎన్నికల కోసం నియమించుకున్న నలుగురు మేనేజర్లు కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల వ్యూహాలపై ఈ వర్క్ షాపులో కీలక చర్చ జరిగింది. అనంతరం అధినేత నారా చంద్రబాబు నాయుడు అభ్యర్థులకు కీలక సలహాలు, సూచనలు చేశారు. అంతే కాకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి, అభ్యర్థులకు ఉండే హక్కులు, అధికార పార్టీ కుట్రలు వంటి అంశాలపై ఈ వర్క్ షాపులో చర్చించడం జరిగింది. ఈ వర్క్ షాపులో పూతలపట్టు నియోజకవర్గం సంబంధించిన పలు అంశాలను నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఎమ్మెల్యే ఆభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తెలిపారు.

## ఎంపీ రెడ్డప్పను కలిసిన మండల నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు, అభ్యర్థి రెడ్డెప్పను, మండల వైకాపా కన్వీనర్ శేఖర్ రాజు, వైకాపా జిల్లా కోశాధికారి పుత్తూరు ధనుంజయ రెడ్డి, హరోహర రెడ్డి తదితరులు ఆయన్ని కలిశారు.



## మీ "ఓటు" మా భవిష్యత్తు... విద్యార్థుల వినూత్న ప్రచారం

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** "మీ ఓటు మా భవిష్యత్తు" అంటూ విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై వినూత్నంగా ప్రచారం చేశారు. ఎన్నికల కమిషన్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వో ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక స్వీప్ నోడల్ టీం వినూత్నంగా కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లకు అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగా శనివారం కస్తూరిబా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులచే స్వీప్, ఓట్ అక్షర క్రమంలో ప్రదర్శన నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు కలిగిన వారంతా తప్పకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలక స్వీప్ నోడల్ అధికారి చిన్నయ్య ఆధ్వర్యంలో స్వీప్ బృందం సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం కోసం విద్యార్థులు చేస్తున్న వినూత్న ప్రదర్శన

# భగత్‌సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బ్రిటిష్ వారికీ క్షమాపణతో శిక్ష రద్దు అయ్యే అవకాశం ఉన్న ఆ ఆలోచనను కాలితో తొక్కి నా చావు కన్నా నా దేశం గొప్పదిఅని అమరులైన భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ, ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల, ప్రకాశం పార్కు, ఫార్మసీ, బయాలజీ విద్యార్థులు ఎంబీఏ భవన్లో అమర వీరుల చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. భగత్ రవి మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసు లోనే దేశ సంకెళ్ళు తెంచడానికి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడం గొప్ప పోరాట పటిమను అర్థం చేసుకోవచ్చున్నారు. బ్రిటిష్ వారికీ క్షమాపణతో శిక్ష రద్దు అయ్యే అవకాశం ఉన్న ఆ ఆలోచనను కాలితో తొక్కినా చావు కన్నా నా దేశం గొప్పదిఅని దేశానికె జీవితాలను అంకితం చేసిన గొప్ప వీరులని కొనియాడారు. వినోద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుల ఆశయాలను ఊపిరిగా ఎస్ఎఫ్ఐ విద్యార్థుల కోసం, సమాజం మార్పు కోసం పోరాడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తేజ, శివ యూనివర్సిటీ నాయకులు భార్గవ్, మేఘన, సిటీ నాయకులు పవన్, బాల, సుభాన్, హార్శద్, చైతు, అబ్బాస్ పాల్గొన్నారు.






## చాయాపురంలో శని త్రయోదశి పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం లోని రాయలచెరువుకు సమీపంలోని చాయా పురంలో వెలసి ఉన్న శనీశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలుఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శని త్రయోదశి సందర్భంగా శని భగవానునినీ ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి, దీపాలు వెలిగించారు. గణపతి హెూమం, నవగ్రహ దోష నివారణ, శాంతి హెూమాలు చేశారు. నిత్య అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణ లోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శనివారం శనీశ్వర భగవానునికి నువ్వుల తైలాభిషేకం నిర్వహించటంలో ఉన్న ప్రత్యేకతను అర్చకులు ఉంగరాల సుబ్రమణ్యం శర్మ భక్తులకు వివరించారు.శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సందేహ నివృత్తి చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదానం నిర్వహించారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** 2024. 2025 విద్యా సంవత్సరానికి గాను. గురుకుల పాఠశాలలలో చేరెందుకు. విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని. ఏపీ ఆర్ ఎస్ కన్వీనర్ రజిని. ఓజిలి మండలం లోని చిల్లమానుచేను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ .ఎస్ జ్యోతి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5,6,7, 8వ తరగతి, అలాగే ఇంటర్, డిగ్రీలో ప్రవేశాలకు మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీ ప్రవేశ పరీక్ష కోసం. రాత పరీక్షలు నిర్వహిస్తాంన్నారు. ఇందులో విద్యార్థులకు వచ్చిన మార్కులలో మెరిట్ ని ఆధారంగా చేసుకొని. సీట్లు భర్తీ చేస్తామన్నారు.

## నేడు పూతలపట్టు నియోజకవర్గం ఆత్మీయ సమావేశం

**ఐరాల మేజర్ న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పర్యటన లో భాగంగా 2024 మార్చి ఆదివారం ఉదయం 10 గంటలకు వైయస్ఆర్ యువజన విభాగం పూతలపట్టు నియోజకవర్గ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పి ఏ కృష్ణ ప్రసాద్ తెలిపారు. కావున, త్వరలో జరుగనున్న పూతలపట్టు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు యువత చేయాల్సిన కృషిపై సభ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైయస్ఆర్ సీపీ యంపీ అభ్యర్థి రెడ్డప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డా.సునీల్ కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు హేమంత్ కుమార్ రెడ్డి, కావున పూతలపట్టు నియోజకవర్గంలోని యువజన విభాగం వివిధ హెూదాలలో ఉన్న జిల్లా,మండల స్థాయి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఎమ్మెల్యే అభ్యర్థి పి ఏ కృష్ణ ప్రసాద్ కోరారు.

## అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమ వైఎస్ఆర్ పార్టీతోనే సాధ్యమని ఎంపీపీ లతా బాలాజీ మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి దాదాపు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేశారని రానున్న ఎన్నికల్లో ఆమె కుమార్తె కృపాలక్ష్మికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. గతంలో టీడీపీ నాయకులు తప్పుడు హామీలు చెప్పి అ మలు చేయ లేకపోయ్యారన్నారు. సీఎం జగనన్న ఎన్నికల సమయంలో చెప్పిన ప్రతి హామీని. అమలు చేశాడన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభి వృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్ జగనన్నను సీఎం చేసుకుందాలంటే మరోసారి వైఎస్ జగనన్నను సీఎం చేసుకుందామని ప్రజలతో ఆయన కోరారు. పింఛన్లు ఇంటికి వద్దకే పంపిణీ కొనసాగాలంటే అవ్వ తాతలు తప్పకుండా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కంప్యూటర్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శ్రీవినాయక ప్రైవేట్ ఐటిఐ శాంతిపురం కళాశాలలో అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ వినాయక ప్రైవేట్ ఐటిఐ కళాశాల నందు కంప్యూటర్, టైలరింగ్ ఉచిత శిక్షణ ఇవ్వబడునని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ జి హేమ తెలియజేస్తున్నారు. అర్హత పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పాస్ ఆర్ ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు, 18 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల వరకు అప్లై చేసుకోవచ్చు. పై కోర్సులపై ఆసక్తి కలిగిన వారు మీయొక్క సర్టిఫికెట్స్ ఆధార్ కార్డ్ , ఎస్ఎస్సి, ఇంటర్ సర్టిఫికెట్, కుల ధ్రువీ కరణపత్రం, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 26 లోపు శ్రీ వినాయక ప్రవేట్ ఐటిఐ, ఈఎన్ఆర్ కళ్యాణ మండపం, శాంతీపురం., మొబైల్ నెంబర్ 9392704143, నందు సంప్రదించగలరు.





## క్రీడాకారులకు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో 15 పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. శనివారం నాయుడుపేట జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ రిజిస్ట్రేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్ బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఈనెల 20, 21 తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సుమారు 15 పథకాలు తిరుపతి జిల్లాకే రావడం తిరుపతి జిల్లాకే గర్వకారణమన్నారు. నిరంతరం శ్రమించే శిక్షకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరూ ప్రతిరోజు చక్కగా తర్ఫీదు పొందుతున్నారని, అందుకే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో ఇన్ని పథకాలు తిరుపతి జిల్లాకి వచ్చాయన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని క్రీడలలో ఉన్న క్రీడాకారులు ప్రతిరోజూ శిక్షకుల ఆధ్వర్యంలో శిక్షణ పొందాలన్నారు. తద్వారా రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్, సహ కార్యదర్శి రవి, రవి రెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో సమావేశం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అన్నిరాజకీయ పార్టిల నాయకులతో ఎస్సై ప్రతాప్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉండటం వలన ఎవరైనాగాని తమ పార్టీ కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలు సక్రమంగా అమలుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందివ్వాలని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వ్యక్తిగత దూషణలు చేయకుండా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు పరచాలని ఆయన సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా, తెదెపా, బిసివై పార్టి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో రూ.20 వేల ఆస్తి నష్టం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల పంచాయతీ బీర్జేపల్లి వద్ద శనివారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రూ 20,000 ఆస్తి నష్టం జరిగినట్లు పుంగనూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. ఆయన కథనం మేరకు బీర్జేపల్లికి సమీపంలో అదే గ్రామానికి చెందిన పంట పొలాల్లో నిప్పంటుకుంది. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోగా పొలాలు పూర్తిగా అంటుకున్నాయి. పొలాలకు అమర్చిన డ్రిప్ పైపులు టమోటా, మిరప వంటి వాణిజ్య పంటలు అగ్నికి ఆహుతి అయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేశారు.

## రామారెడ్డి పాళెంలో పోషణ్ పక్వాడ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పరిధిలోని రామారెడ్డిపాళెం గ్రామంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపి మెహబూబి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరూ విధిగా తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతల్లో రక్త హీనత నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆదినారాయణమ్మ, వర్కర్లు మునికుమారి, మానస, కస్తూరమ్మ, నిర్మలమ్మ, ఆశ వర్కర్లు ఆయా మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా మేరీగా మురళిని గూడూరు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని. మేరీగ మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి,హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఒకటి మరియు రెండో వార్డులో వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి, హేమంత్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించారు గడప గడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, గురవయ్య, సతీష్‌రెడ్డి , తాళ్లూరు శ్రీనివాసులు, గోవర్ధన్, సునీల్‌రెడ్డి, మురళి,అశోక్, పూర్ణ పాల్గొన్నారు.



# ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డికి పలువురు నివాళులు

**- అంతిమయాత్రలో పాడేమోసి రుణం తీర్చుకున్న కట్టా బ్రదర్స్**

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డికి పలువురు నేతలు ఘన నివాళులర్పించారు. ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం కన్నుమూసిన విషయం తెలిసిందే. సమాచారం తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్షేక్ రఫీ, పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చేరుకుని ఉమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. శనివారం జరిగిన ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి అంతిమయాత్రలో పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి, కట్టా వెంకటరమణారెడ్డి, కట్టా కమలాకర్ రెడ్డి, కట్ట కోటారెడ్డి, కట్ట భవాని శంకర్ రెడ్డి ల అక్క మాజీ ఎంపీపీ ఇందిరమ్మ భర్త ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొని సోక తప్త హృదయాలతో పాడి మోసి, వారి బావ రుణం తీర్చుకున్నారు. మృదు స్వభావి, కష్టమని తన ఇంటికి వచ్చిన వారికి సాయం చేసే మంచి వ్యక్తి అయిన ముమ్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి మృతి చెందడంతో గ్రామస్తులు ఆయన అంతిమయాత్రలో పాల్గొని శోకసముద్రంలో మునిగిపోయారు.





# యువతకు ఆదర్శం భగత్‌సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కలుషితమైన రాజకీయాలకు స్వస్తి పలికి ఉరికంబాన్ని నవ్వుతూ ముద్దాడిన భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు తీసుకెళ్లాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమర యోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి శనివారం ఎస్ వి యూనివర్సిటీ ప్రకాశ భవనంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బండి చలపతి మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు పరచాలన్నారు. అలాగే భగత్ సింగ్ జయంతి వర్ధింతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్, నాయకులు చిన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ప్రవీణ్ కుమార్, యూనివర్సిటీ సెక్రటరీ సుందర్, జిల్లా ఆఫీస్ బేరర్ ఓం రాజ్, చంద్ర నాయక్, శివాని, గ్రేస్, ప్రసాద్, యువ, రంజిత్, ఉదయ్ పాల్గొన్నారు.

**పిడిఎస్ఓ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ సభ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ ఎస్‌విఐటిఐ కళాశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.ఆష మాట్లాడుతూ నాడు విదేశీ వస్తువులను తగులపెడితే నేడు మన దేశ పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను సామ్రాజ్యవాద కంపెనీలకి కట్టబెడుతున్నారని విమర్శించారు. యువతని విద్యా, ఉపాధికి దూరం చేసి కూలీలుగా తయారు చేస్తున్నారని మండిపడ్డారు. అతి చిన్న వయసులోనే సోషలిస్ట్ వ్యవస్థ నిర్మాణం కోసం అసువులు బాసిన భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవుల స్ఫూర్తితో అందరికీ విద్యా, వైద్యం, ఉపాధి హక్కుకై పోరాటమే భగత్ సింగ్ నిజమైన నివాళి అన్నారు. జిల్లా నాయకులు స్రవంతి మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాలుగా మన పాలకులు సామ్రాజ్యవాద విధానాలనే అమలు చేస్తున్నారు. ఫలితంగా నేడు ప్రజల జీవితాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పాలకుల దోపిడీ పీడనల గూర్చి విద్యార్థులు ఆలోచించనీయకుండా దేశభక్తి ముసుగులో జాతి, కుల,మత, ప్రాంతీయ ఉన్మాదాలను నర నరాల్లో నింపుతున్నారు. భారతదేశ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవుల ఆశయాలను నేటి యువత భుజానికి ఎత్తుకోవాలన్నారు.





## తిరుచ్చి వాహనంపై కొలువైన కల్యాణ వెంకన్న

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ పి వరలక్ష్మి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ఆనంబట్టు దన శేఖర్, సోమ శేఖర్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, అర్చకులు రాజశేఖర్ స్వామీ, రవి చంద్రన్ అధ్యాపక, డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక, ఘనాపాటి తిరువెంగడం స్వామీ పరిచారిక,టెంపుల్ జమేధర్ దనంజేయుడు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 96 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టివేత

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** నిరుపేదలకు ప్రభుత్వం అందించే పిడిఎస్ రైస్ శనివారం 96 బస్తాలను తరలిస్తున్నవాహనాన్ని పట్టుకున్నారు. దొరవారిసత్రం మండల పరిధిలోని కలకత్తా చెన్నై జాతీయ రహదారి సమీపం ఉన్న కలగుంట ఫ్లైఓవర్ ప్రాంతంలో ఏపీ 39 విసి 15 84 నెంబర్ గల వాహనంలో తరలిస్తున్న సమాచారం అందుకున్నారు. వెంటనే స్పందించి సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు దాడి చేసి నాలుగు వేల కిలోల పిడిఎస్ రైస్‌ను స్వాధీన పరచుకున్నారు. తరలిస్తున్న వాహనాన్ని, డ్రైవర్ షేక్ సద్దాం హుస్సేన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. పిడిఎస్ బియ్యాన్ని సూళ్లూరు పేట ఎంఎల్ఎస్ పాయింట్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో సివిల్‌సప్లై అధికారులు ఓబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# అరాచక పాలన పోవాలంటే నిజం గెలవాలి

### - నారా భువనేశ్వరి
### - మహిళా శక్తి నారీమణులతో మాటామంతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే నిజం గెలవాలని మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 16వ జాతీయ రహదారిపై ప్రైవేటు హోటల్లో నియోజకవర్గంలోని మహిళలతో మాటా మంతీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను మీలో ఒక స్త్రీగా ఆలోచించి మాత్రమే మాట్లాడతాను మీ కష్టాలు వింటాను మీ కష్టాల్లో పాలుపంచుకునే అవకాశం నాకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్మికుల చెమట నుండి పుట్టిందే తెలుగుదేశంపార్టీ శ్రామికుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా దివంగత ముఖ్యమంత్రి మా తండ్రి ఎన్టీఆర్ కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చారు. నిత్యావసరాల రేటు పెరగటంతో రాష్ట్రంలో ప్రతి కుటుంబంపై భారం పెరిగిందని ఈ ధరలతో ముఖ్యంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా రోజు వారి కార్మికులే నాసిరకం మద్యం చాలా మందిని ఆస్పత్రి పాలు చేస్తోందని ఎంతో మంది చావుకి కారణం అయ్యిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక విక్రయాలతో పనులు ఆపేసి నిర్మాణ రంగాన్ని, నిర్మాణ రంగంపై ఆధారపడిన వారిని రోడ్డున పడేసిందన్నారు. వైసీపీ అనాలోచిత ఇసుక విధానం వల్ల నిర్మాణ రంగం మూతపడిందన్నారు. రానున్న కాలంలో అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే మీ కష్టాలు తీర్చేది కూడా మన ప్రభుత్వమే పేదవారి కష్టాలు తీర్చడానికి చంద్రబాబు అనేక పథకాలు తీసుకురాబోతున్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రన్న భీమా అందించేవారు. ప్రస్తుతం సిలికా





గనుల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నుంచి మద్దతు లేదు, ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లలోని మహిళా కార్మికులు తమ యజమానుల నుండి తగిన జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2.5 కోట్ల మంది కార్మికుల జీవితాలకు, వారి కుటుంబాలకు భద్రత కల్పించాలన్న సదుద్దేశ్యంతో చంద్రన్న భీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంతో రూ.2,400 కోట్లు ఖర్చు చేసి 2 లక్షల కంటే ఎక్కువ మందికి అండగా నిలిచారని పేర్కొన్నారు. టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే కార్మిక సంస్కరణలు ప్రధాన అజెండాగా ఉంటాయని హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కార్మికుడికి నివసించడానికి ఇల్లుతో పాటు మెరుగైన జీవితం, ఆరోగ్యం, పిల్లలకు విద్య అందుబాటులో ఉంటాయన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా పేదలను అన్ని విధాల ఆదుకునే విధంగా సంక్షేమ పథకాలు ఉపయోగపడుతుందన్నారు. మహిళల గౌరవం పెంచే, సాధికారత కల్పించే మార్గం మీ బాధలు అన్నింటిని మరచిపొండి మరి కొన్ని రోజుల్లో మీ కష్టాలను తీర్చే ప్రభుత్వం వస్తుంది ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి పదిమందిని ప్రోత్సహించి ఓట్లు వేసేలా చూడాలని పిలుపునిచ్చారు. మీరు ఎదుర్కొంటున్న కష్టాలు చూసి మీకోసం, మీ భవిష్యత్తుకోసం చంద్రబాబు 365రోజులు కష్టపడాలని కోరుకుంటున్నాను. మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనోవేదనకు గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా కలిసి వారిని ఓదార్చాలని భువనేశ్వరి ఉక్కు సంకల్పం తీసుకున్నారు. గూడూరులో మహిళలు వైసీపీ పాలనలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజి ఎంపి పనబాక లక్ష్మి, ఎంఎల్‌సి పంచుమర్తి అనురాధ, నియోజకవర్గ మహిళా నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు

- అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి.. ఎన్నికలకు సంబంధించిన వివిధ యాప్ లపై పూర్తి అవగాహన
- ఓటర్లు ప్రశాంతంగా స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, పోలింగ్ ఏజెంట్లందరూ సహకరించాలి .. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో సాధారణ ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని, ఓటర్లు ప్రశాంతంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, పోలింగ్ ఏజెంట్లు అందరూ సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ అన్ని రాజకీయ పక్షాలకు కోరారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్, ఎన్నికల యాప్ లపై తదితర ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన విస్తృత అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన రోజు నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ కోడ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి రాజకీయ పక్షం నడుచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాజకీయ పక్షాలు వ్యవహరించాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజలు నిర్భయంగా వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తగినంత పోలీస్ బందోబస్తు, కేంద్ర బలగాల మోహరింపు ఉంటుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మైక్రో అబ్జర్వర్‌గా ఉంటారని, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతో పాటు వీడియోగ్రఫీ ఉంటుందని, ఎట్టి పరిస్థితిలో హింసాత్మక సంఘటనలు చేసుకోరాదని, రీ పోల్‌కు తావు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటరును ప్రలోభాలకు గురిచేయడం,



భయపెట్టడం చేయరాదని రాజకీయ పక్షాలకు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన క్షణం నుంచి జిల్లాలోని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన విగ్రహాలకు ముసుగులు వేశామని,కటౌట్లు, జెండాలు, హోర్డింగులను తొలగించామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించబోమని తేల్చిచెప్పారు. ర్యాలీలు, మైక్, వాహనాలను వినియోగించుకోవాలన్నా రిటర్నింగ్ అధికారి అనుమతి తప్పనిసరి అని, అయితే ఇందుకోసం సువిధ యాప్ ఉందని, అందులో ముందుగా 48 గంటల ముందు నమోదు చేసుకున్నవారికి రాజకీయ పక్షాలపై వివక్ష లేకుండా తొలి ప్రాధాన్యతగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి అమలు నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం వరకు చేసిన ఖర్చులన్నీ ఆయా పార్టీ ఖాతాల్లో నమోదు చేస్తామని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి అభ్యర్థి వ్యక్తిగత ఖాతాల్లో నమోదవుతాయని చెప్పారు. రాజకీయ పక్షాలకు చెందిన ప్రతి అభ్యర్థిపై నిఘా ఉంటుందని, వారు ఖర్చు చేసే ప్రతి పైసాను ఎన్నికల వ్యయంలో లెక్కిస్తామని పేర్కొన్నారు. ఆర్ఓ అనుమతి లేకుండా బైకు ర్యాలీ, ఇతర ర్యాలీలను నిర్వహించరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని, కోడ్ ఉల్లంఘనగా భావించి బాధ్యులపై చర్యలు ఉంటాయని తెలిపారు. పౌరులు ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన చర్యలను గుర్తించినచో సి.విజల్ యాప్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని, నమోదు చేసిన 100 నిమిషాల్లో స్పందించి ఫిర్యాదుదారునికి తీసుకున్న చర్యలు గురించి తెలియజేస్తామని చెప్పారు. సి-విజిల్ యాప్ వినియోగంపై వీడియో ప్రదర్శన ద్వారా వివరించారు. రాజకీయ పార్టీ లేదా వ్యక్తులు ఓటర్లను, పోలింగ్ ఏజెంట్ లను ప్రలోభాలకు, భయ భ్రాంతులు గురి చేయకుండా ఎన్నికల వేళ ప్రజలు నచ్చిన విధంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం కొరకే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రధాన ఉద్దేశమన్నారు. వాహనాలు, ర్యాలీలు, సభల నిర్వహణ కోసం వినియోగించుకునే ప్రాంగణాల కోసం సువిధ యాప్ నందు దరఖాస్తు చేసుకొని సంబంధిత ఆర్వో నుండి అనుమతులు తీసుకోవచ్చునని తెలిపారు. వాహనాలు ఎవరి పేరున తీసుకున్నారో, వారు మాత్రమే వినియోగించుకోవాలని, వేరే వ్యక్తులు వినియోగించినట్లు అయితే కోడ్ ఉల్లంఘన కింద వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా సమావేశాలు, లౌడ్ స్పీకర్లను వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓ లు అదితి సింగ్, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, చంద్రముని, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## రాజనాల బండపై సత్య ప్రమాణాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాల బండ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంకు మండలంలోని వెంగలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పి.రామాంజిలు దగ్రాముల వెండి గొడుగును స్వామికి కానుకగా ఇచ్చారు. అలాగే నేడు పుంగనూరు మండలం అడవినాథన కుంట చెందిన నారాయణ కు చెందిన 60 గ్రాముల బంగారు గొలుసు దొంగలించబడ్డదని, గంగవరం మండలం కీలపల్లికి చెందిన వెంకట్రమణ ఇంట్లో కమ్మలు, జుమికీలు, ఉంగరాలు, కాలు పట్టీలు పోయాయని సత్య ప్రమాణం కోసం వచ్చారు. ప్రత్యేక పూజానంతరం వచ్చే శనివారం సత్య ప్రమాణకాలు చేసే విధముగా మాట్లాడుకొని వెనుదిరిగారు.

## సమస్యాత్మక ప్రాంతాలలో కౌన్సెలింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సమస్యాత్మకమైన ప్రాంతాలలో స్థానికులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలగుంట, మల్లంగట, పుదీపట్ల ప్రాంతాలలో రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్ వారి సిబ్బందితో కలిసి స్థానికులతో మాట్లాడారు. సమస్యాత్మకైనా పోలింగ్ కేంద్రాలలో పర్యటించి అక్కడ వివరాలను సేకరించారు. ఎలాంటి సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



### వాకాడు తహసీల్దార్ కార్యాలయంలో

## మత పెద్దలతో అవగాహనలి

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు మండల తాసిల్దార్ కార్యాలయంలో శనివారం మతపరమైన పెద్దలతో ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎస్ వి నరసింహారావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున మండల పరిధిలోని అన్ని పంచాయతీ గ్రామాలలో దేవాలయాలు, చర్చి లు, మసీదులు లలో ఎలాంటి రాజకీయ కు సంబంధించి సమావేశాలు జరపు రాదని తాసిల్దార్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి రాజకీయ%శీ% సంబంధించి సమావేశాలు పెడితే తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో గోపీనాథ్ మండల మతపరమైన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన అభ్యర్థి ప్రచారం ముమ్మరం

## ప్రజలతో ఆరణి శ్రీనివాసులు మమేకం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం ఉదయం ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ తన ప్రచారాన్ని సాగించారు. ఇందులో భాగంగా జీవకోనలోని వాకర్స్ సభ్యులతో కలిసిన నడక సాగించారు. అలాగే ఒకటవ వార్డు లోని కరకంవాడి భూపాల్ హౌస్ ప్రాంతాలలో స్థానికులతో కలిసి టీ తాగి వారి యోగక్షేమాలను, వారు సమస్యలను ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అలాగే లక్ష్మీపురం సర్కిల్ లోని ఓ కేఫ్ లో టిఫిన్ ప్రజలతో మాట్లాడి మమేకమయ్యారు. అలాగే తిరుపతి నగర పరిధిలోని వివిధ డివిజన్లలో ప్రజలు, జనసేన నేతలతో కలిసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే ఎస్పీ కృష్ణ కాంత్ పాటిల్ ను జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# శ్రీవారిని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్



**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%శా%..ఆలయ అదిలారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ మీడియాతో మాట్లాడుతూ%శా%..పార్టీ అధిష్ఠానం అదేశిస్తే అనకాపల్లి నుంచి పోటీచేస్తానన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలన వెళ్లి%శా%. నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ బాగుపడాలని కోరుకున్ననని తెలిపారు. రాష్ట్రంలో కూటమి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. జగన్ మోహన్ రెడ్డి రక్షణ పాలనకు అంతం అందించాలని ప్రజలు కంకణబద్ధులై ఉన్నారన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి దామోదర రాజ నరసింహ

తిరుమల శ్రీవారిని తెలంగాణ మంత్రి దామోదర రాజ నరసింహ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా%శా%..ఆలయ అదిలారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల దామోదర రాజ నరసింహా మీడియాతో మాట్లాడుతూ%శా%.. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని అన్నారు. దైవ సన్నిధిలో రాజకీయాలు స్కామ్ ల గురించి మాట్లాడబోమన్నారు.



# యోగపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన శైలిలో మార్పులకు యోగాపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని యోగ మాస్టర్ బి కుమార్ రాజా తెలిపారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-15, దత్త గ్రామమైన మల్లంగుంటలో శనివారం ఇంజనీరింగ్ ఈసీఈ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారిని డా.యువశ్రీ యోగ పైన అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయ శారీరక విద్య విభాగం నుంచి యోగ మాస్టర్ బి.కుమార్ రాజు విచ్చేసి యోగ అనేది భారతీయుల జ్ఞాన సంపద అని తెలియజేసారు. విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. రోజూ వ్యాయామం చేయడం వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం కో- ఆర్డినేటర్ డా. మాధవి పాల్గొన్నారు.



# మృతి చెందిన బీటెక్ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయండి

**- నిజమైన దోషులకు శిక్ష పడేలా చూడండి**

**- జాతీయ ఎఫ్ ఆర్.టి.ఐ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డికి బాధిత కుటుంబ సభ్యుల స్నేహితుల విజ్ఞప్తి**



**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** మృతి చెందిన బీటెక్ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలనీ నిజమైన దోషులకు శిక్ష పడేలా చూడాలని జాతీయ ఎఫ్ ఆర్.టి.ఐ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డికి బాధిత కుటుంబ సభ్యుల స్నేహితులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బాధితులు వారి కుటుంబ సభ్యులు ఆమెను కలిసి తమగోడును చెప్పుకున్నారు. అంతేకాకుండా ఓ వినతి ఎత్రాన్ని ఆమెకు అందజేశారు. మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులు బాధితుడు చిరంజీవి వారి స్నేహితులు తెలిపిన కథనం మేరకు వివరాల్లోకి వెళితే...పుత్తూరు సిద్ధార్థ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న జీవకోనకు చెందిన విద్యార్థి సందీప్(21) ఇద్దరు స్నేహితులు శీను చిరంజీవి లతో కలిసి పుత్తూరు నుండి తిరుపతికి టూ వీలర్స్ పై బయలుదేరారు. మార్గమధ్యలో దామినేడు సమీపంలో జాతీయ రహదారిపై వస్తుండగా ముందు వెళ్తున్న ఏపీ 39 సి ఎన్ ఓ 567 టీటీడీ లోగో మెంబర్ ఆఫ్ పార్లమెంట్ బోర్డుతో ఉన్న ఇన్నోవా కారు డ్రైవర్ సడన్ గా బ్రేక్ వేశాడు. కారు వెనుక భాగాన టూ వీలర్స్ పై వస్తున్న సందీప్ శీను చిరంజీవిలో ఆ కారుకు గుద్దుకున్నారు. దీంతో సందీప్ శీను లకు పంపరు రాడ్ గుచ్చుకోవడం జరిగింది. మరో స్టూడెంట్ చిరంజీవి చిన్న చిన్న గాయాలతో బయటపడ్డాడు. కారును గుద్దుకున్న వెంటనే మొదటగా బీటెక్ విద్యార్థి సందీప్ కారు వెనుక బాగాన ఉన్నా బంపర్ విరిగి బంపర్ రేకు గొంతు లోపల దిగిపోయింది. దీంతోపాటు బంపర్ కు అదనంగా ఏర్పాటు చేసిన రాడ్ విద్యార్థి సందీప్ మెడలోకి దిగింది. దీంతో సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి శీను సత్యనారాయణపురం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. శీను విద్యార్థికి కూడా బంపర్ విరిగి అందులో ఆదనంగా ఏర్పాటు చేసిన రాడ్ వీపు వెనుక భాగాన ముందర దిగింది. దీంతో శీను రక్త గాయాలతో క్రింద పడిపోయాడు. గీతం కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న చిరంజీవి చిన్న చిన్న గాయాలతో బయటపడి ఆ ఇద్దరు స్నేహితులలో ఒకరైన సందీప్ మెడ బంపర్ రేకు గొంతు కోసుకోవడం మరో పక్కన రాడ్ దిగడం ఇంకొక పక్కన శీను బంపర్ రోడ్డు గుచ్చుకొని రక్త గాయాలతో బైపాస్ రోడ్డు మీద పడి ఉండడం చూసి ఒళ్లంతా చిరంజీవికి షవరింగ్ రావడంతో కాసేపు దిక్కు దోచని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో 108 అంబులెన్స్ వచ్చి సందీప్ ను శీను ను ఆసుపత్రికి తరలించారు. యాక్సిడెంట్ జరిగిన స్థలంలోనే సందీప్ మృతి చెందాడు. శీను కు మెరుగైన చికిత్స కోసం సిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం సిమ్స్ లో శీనుకు రెండు ఆపరేషన్లు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం శీను పరిస్థితి విషమంగా ఉన్నట్టు బాధిత వారి కుటుంబ సభ్యుల నుంచి వినిపిస్తున్న సమాచారం. ఇది ఇట్లా ఉంటే కనీసం ఆ కారు డ్రైవరు అందులో ఎవరు ఉన్నారు అనేది ఇంతవరకు తెలియ రావడం లేదు. పోలీసులు మాత్రం తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఆ కారు ఎవరిది టీటీడీ లోగో పెట్టుకుని మెంబర్ అఫ్ పార్లమెంట్ బోర్డు పెట్టుకొని కారు తిరుగుతోంది. అసలు వారెవరు నిర్లక్ష్యంగా కారు నడిపిన డ్రైవర్ ఎవరు ఆ కారు లోపల ఎవరు కూర్చుని ఉన్నారో దానిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి మృతి చెందిన బీటెక్ విద్యార్థి సందీప్ వారి కుటుంబానికి అలాగే విషమ పరిస్థితుల్లో ఉన్న శీను కుటుంబాన్ని ఇటు ప్రభుత్వం అటు పోలీసులు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు న్యాయం చేస్తారని ఆశిద్దాం. దీనిలో భాగంగా తమకు న్యాయం చేయాలని శనివారం జాతీయ ఆర్ టి ఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమిటి చంద్ర కళారెడ్డిని తన కార్యాలయంలో కలిసి ఓ వినతిపత్రం ద్వారా బాధితులు వారి కుటుంబ సభ్యులు తమ గోడుని చెప్పుకున్నారు. ఆమె సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాధిత కుటుంబ సభ్యులు స్నేహితులు తదితరులు ఉన్నారు.

## వెపన్లన్నీ పోలీస్ స్టేషన్లో ఉండాల్సిందే...!

**తిరుపత రెవెన్యూ మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 నిర్వహణకు ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో వెపన్ లైసెన్స్ ఉంటే సంబంధిత పోలింగ్ స్టేషన్ పరిధిలోని వారు వెపన్లను సంబంధిత పోలీస్ స్టేషన్లో డిపాజిట్ తప్పక చేయాలని జిల్లా స్థాయి ఆయుధ స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి. లక్ష్మీ శ అన్నారు.శనివారం రాత్రి స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి ఆయుధ లైసెన్స్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం ఎస్పీ కృష్ణ కాంత్ పాటిల్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వెపన్ కలిగి ఉన్న వారు సత్వరమే సంబంధిత పోలీస్ స్టేషన్లో వాటిని డిపాజిట్ చేయాలని సూచించారు. అంతే కాకుండా బ్యాంకు మేనేజర్ ల పేరుపై గన్ లైసెన్స్ ఉంటే వారు ఏటీఎంలకు క్యాష్ మూమెంట్ కొరకుభద్రత కొరకు అవసరమున్న నేపథ్యంలో వాటికి, అలాగే బ్యాంకుల్లో ఎక్స్ సర్వీస్ మన్ పేరుపై వెపన్ లైసెన్స్ తో వెపన్ కలిగి ఉండి సంబంధిత బ్యాంకు మేనేజర్ పై వెపన్ లైసెన్స్ లేనిచో వాటికి మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరిస్తూ జిల్లాలో 464 మంది, సంస్థలు అనుమతులు పొందగా మొత్తం 503 తుపాకులు ఉన్నాయని, ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో 407 తుపాకులు డిపాజిట్ చేశారని తెలిపారు.

# విద్యార్థుల సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**రీసెర్చ్ డీన్ ఆచార్య ఎస్ విజయభాస్కరరావు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**విద్యార్థులు సమాజ సేవలో భాగంగా ప్రకృతిని పరిరక్షించే పౌరులుగా, కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలు, ఇతర సాంఘిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎస్వీయూ రీసెర్చ్ డి ఆచార్య ఎస్ విజయభాస్కరరావు పిలుపునిచ్చారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాల పరిధిలో భౌతిక శాస్త్రం విద్యార్థులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11:30 వరకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కళాశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతి నాలుగవ శనివారం పచ్చదనం పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శనివారం భౌతిక శాస్త్ర విద్యార్థుల ఆధ్వర్యంలో సైన్స్ కళాశాల ఆవరణంలో ఉన్నటువంటి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు. తరగతి గది చుట్టూ కళాశాల ప్రాంతంలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని విద్యార్థులు చేత పరిశుభ్రం చేయించారు. విద్యార్థులు తరగతి గదిలోని జ్ఞానంతో పాటు ఇతర సాంఘిక సేవా కార్యక్రమాలు పరిజ్ఞానాన్ని కూడా పెంపొందించుకో వాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కే తులసి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పచ్చదనం పరిశుభ్రత అనే ఆరోగ్యం అనే అంశాలపై అవగాహన ఏర్పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఆర్ సెట్ కన్వీనర్ ఆచార్య బి. దేవప్రసాదరాజు, అకడమిక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఆర్పి విజయలక్ష్మి, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాయ్ రాజా కాయ్ ఒకటికి రెండు జోరందుకున్న బెట్టింగులు

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)...**ఐ.పి.యల్ సీజన్ మొదలైనది ఇటు గ్రామీణ ప్రాంతాలలోనూ ,అటు పట్టణ ప్రాంతాలలోను బెట్టింగులు జోరందుకుంటున్నాయి. మండలం గతం లో ఏకంగా సచివాలయ సిబ్బంది బెట్టింగ్ లు ఆడుతూ తమ ఉద్యోగ విధి నిర్వహనలు కూడా సక్రమంగా నిర్వర్థించడం లేదనే పిర్యాదులు వస్తున్నాయి.ఎప్పుడు చూడు ఏదో ఒక ఫోన్ మాట్లాడుతూ వచ్చిన సిబ్బందిని కసురుకుంటూ ఉంటారని ప్రజలు అంటున్నార .ఇది లా ఉండగా చౌడేపల్లి మండల హెడ్ క్వార్టర్ లో బుకీలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.ప్రతిరోజు సాయంత్రం అందరూ పానీ పూరీ బండ్లదగ్గర,టీ కొట్టు దగ్గర కూర్చొని బుకింగులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.అంతే కాకుండా ఇందులో మాజీ వాలంటీర్ల పాత్రకూడా ఉన్నట్లు తెలుస్తుంది.గతం లో ఎందరో ఈ వ్యసనానికి బానిసలై ఎందరో ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నా రు.. ఎవరైనా సమా చారం ఇస్తే వాళ్ళను చంపుతామని ,పెట్రోలు పోసి అగ్గిపెడ తామని ప్రజలను బెదిరిస్తున్నారు.మండలం లోగల పాతనేరస్తుల పై పోలీసులు నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## అలరించిన శ్రీనివాస కళ్యాణం హరికథాగానం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**తిరుపతి తిరుమల దేవస్థానం (టీటీడీ) సౌజన్యంతో శ్రీసిటీ ఆధ్యాత్మిక,సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం హరికథాగానం భక్తులను ఎంతగానో అలరించింది. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ కు చెందిన హరికథా కళాకారిణి మంజుల, వాయిద్య బృందం పురుషోత్తం(కీబోర్డు),బుజ్జి(తబలా), శ్రీనివాసులు (శృతి)ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శ్రీనివాస కళ్యాణం లోని వివిధ ఘట్టాలను పాటలు, అద్భుత హావభావాలతో వివరిస్తూ సాగిన హరికథాగానం భక్తులను తన్మయత్వానికి గురి చేసింది.ఈ కార్యక్రమంలో శ్రీసిటీ మరియు పరిశ్రమల ఉద్యోగులు,చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ, అన్నప్రసాదాలు అందజేశారు.

**భక్తి భావం పెంచేందుకే**

## గోవింద నామ సంకీర్తనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో ప్రజలలో భక్తి భావం పెంచేందుకు గోవింద నామ సంకీర్తనలను చేపడుతున్న రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ప్రతి శనివారం రాయలసీమ రంగస్థలం కళాకారులచే గోవింద నామ సంకీర్తనలు ఆలపిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు శనివారం వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి రాయలసీమ రంగస్థలం కళాకారులచే గోవింద నామ సంకీర్తనలతో గోవిందరాజుస్వామి ఆలయం మాడవీధులలో మంగళ వాయిద్యాలతో నగర ప్రజలలో ఆధ్యాత్మిక భావన కలిగేలా పర్యటించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుపతిలో శ్రీవారి సంకీర్తనలు చేయడం లేదా భజన చేయడం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. అనంతరం భక్తులుకు విక్రమ్ స్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి వారి రాజశేఖరరెడ్డి జేజిఒండ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి కసావునూరు వాసు రెడ్డి కుమార్ ,,తిరుపాలాచారి, సుశీల ము ని నాథ రెడ్డి నరసింహారెడ్డి శాంబోల హరినాథ్, చెంగారెడ్డి, పార్వతి జయమ్మ, పాల్గొన్నారు.

# పరిశోధన అంశాలపై పట్టు సాధించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...నూతనంగా పరిశోధన కోర్సులలో చేరిన విద్యార్థులు పరిశోధన అంశాలపై జ్ఞానం, అవగాహనతో పట్టు సాధించాలని ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి పద్మనాభం సూచించారు. నూతనంగా పరిశోధనలో చేరిన విద్యార్థులు తమ పరిశోధన అంశాలతో పాటు ఇతర పరిస్థితులపై అవగాహనతో పూర్తిస్థాయిలో నూతన విషయాలను శోధించేందుకు తమ సమయాన్ని పూర్తిగా కేటాయించాలని పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యాంమోహన్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని 216 ఆర్థిక శాస్త్రం గ్యాలరీలో నూతన పరిశోధకులకు రీసెర్చ్ మెథడాలజీ పై వారం రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎస్వియూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.పద్మనాభం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధన పట్ల ప్రత్యేకమైన ఆసక్తిని, అభిరుచిని పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు సరికొత్త విషయాలు పరిశోధన అంశాలపై జిజ్ఞాసతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో పరిశోధనలలో వినియోగించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు పరిశోధన అంశాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకునేందుకు పరిశోధనలు తమ చాతుర్యాన్ని ప్రదర్శించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు పరిశోధన అంశాలను ఎన్నుకోవడంలో తమ యొక్క సొంత ఆలోచన ధోరణి పెంపొందించుకోవాలని కోరారు. పరిశోధనలలో విద్యార్థులు నిరంతరం నూతన విషయాలను తెలుసుకోవడంలో ఆసక్తిని ప్రదర్శించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో వారం రోజులపాటు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి విద్యార్థులకు పరిశోధనా రంగంలో పరిపూర్ణ జ్ఞానాన్ని అందించిన శిక్షకులకు ప్రిన్సిపల్ ఆచార్య పద్మనాభం, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య శ్యాంమోహన్ డేవిడ్ రాజు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు పాల్గొన్నారు.

**ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. పద్మనాభం**



# సంస్కృతి వర్సిటీలో నాలెడ్జి సిస్టంపై శిక్షణ ముగింపు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఇండియన్ నాలెడ్జ్ సిస్టం, మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 18 నుంచి 23 వరకు వారం రోజులపాటు మాస్టర్ ట్రైనర్స్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఇన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టం అనే అంశంపై జరిగిన శిక్షణ శనివారంతో ఘనంగా ముగిసింది. ఈముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఐ.ఐ.టి తిరుపతి డైరెక్టర్ ప్రొ. కె.ఎన్ సత్యనారాయణ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.రాణీ సదాశివమూర్తి, శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పి.మురళీకృష్ణ, విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, ఐ.కె.ఎస్ డివిజన్ నేషనల్ సెక్రెటరీ ప్రొ.జి.సూర్య నారాయణ మూర్తి పాల్గొని మాట్లాడారు. భారతీయ జ్ఞాన పరంపర అనేది మనకు లభించిన వారసత్వ సంపదని, ఆధునిక కాలంలో భారతీయ విజ్ఞానం ఏదైతే ఉందో ఆ విజ్ఞానాన్ని ఐ.కె.ఎస్ ద్వారా అందరికీ తెలియజేయాల నే కృత నిశ్చయంతో యుజిసి ద్వారా ఇటువంటి గొప్ప శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో లాభదాయకమన్నారు. విశిష్ట అతిథి శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.రాణి సదాశివ మూర్తి మాట్లాడుతూ భారతీయ జ్ఞాన పరంపరకు మూలాలు సంస్కృత వేదాలు అని, సంస్కృతంలో విజ్ఞానమంత కూడా చాలా చక్కగా నిక్షిప్తమై ఉందని అటువంటి జ్ఞానాన్ని ఆధునిక కాలంలో ఉన్నటువంటి తరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ భారతీయ జ్ఞాన పరంపర అనే ప్రక్రియను తీసుకురావడం జరిగిందని చెప్పారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి మురళి కృష్ణ మాట్లా డుతూ ఆయుర్వేద శాస్త్రం అంతా కూడా వైజ్ఞానికతో కూడుకొన్నదని, ఆ వైజ్ఞానికతకు మూలం మన సంస్కృత ఆయుర్వేద శాస్త్రాలని వివరించారు. ఐ.కె.ఎస్ నేషనల్ సెక్రటరీ ప్రొ.గంటి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఈ వారం రోజులపాటు భారతీయ జ్ఞాన పరంపర అనేటువంటి అంశం పైన వివిధ అంశాలపై చక్కటి ట్రైనింగ్ ఇక్కడకు విచ్చేసిన అధ్యాపకులకు ఇవ్వడం జరిగిందని, ఈ శిక్షణ పొందిన వారు తర్వాత విభిన్న విశ్వవిద్యాలయాలకు వెళ్లి భారతీయ జ్ఞానం ఏదైతే ఉందో దానిపై రకరకాల సెమినార్స్, వర్క్ షాప్స్ ని ర్వహించి విస్తృతమైన ప్రసారం చేయడం జరుగుతుందని వివరించారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఈ వారం రోజులపాటు ఇక్కడ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి యూ.జి.సి. మరియు ఐ.కె.ఎస్ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ఎన్నుకోవడం విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణమని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా భావితరానికి అంతరించి పోతున్నటువంటి భారతీయ జ్ఞానాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను చక్కని మార్గంలో సరళ పద్ధతుల ద్వారా తెలియజేయడం కొరకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా అనుసంధాన ప్రకాశం విభాగం అధ్యక్షులు ప్రొ.శివరాంభట్, ప్రొ.కె.సూర్యనారాయణ ప్రొ.పి.వెంకట్రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని విభిన్న విశ్వవిద్యాలయాల నుండి 125 కి పైగా అధ్యాపకులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, వివిధ వైజ్ఞానిక అంశాలపైన శిక్షణను అందుకున్నారు.

## నగర తెలుగు యువత అధ్యక్షులుగా కరణం సందీప్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**తిరుపతి తెలుగు యువత అధ్యక్షులుగా కరణం సందీప్, ప్రధాన కార్యదర్శిగా షేక్ రఫీ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువత ఉపాధ్యక్షులుగా గోపికృష్ణ, సంతోష్, లోకేష్ రాయల్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆమె నివాసం వద్ద వారికి నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా నియమితులైన నగర తెలుగు యువత నాయకులను దంపురి భాస్కర్ యాదవ్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, జయ కుమార్, పరుచూరి చరణ్, నాయకులు వెంకటేష్, గణేష్, ప్రసన్న కుమార్ యాదవ్, ప్రశాంత్, మురుగ, సురేంద్ర, నాగేంద్ర, మనోజ్, వంశీ, కె.వెంకటేష్, నవీన్, శివ, కార్తిక్ తోపాటు యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

## యువతి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**తిరుపతి నగర పరిధిలోని స్కావెంజర్స్ కాలనీలో తన కూతురు అదృశ్యమైందని ఈస్ట్ పోలీసులకు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఓ యువకుడిని పెళ్లి చేసుకోవా అంటూ నిలదీసిన యువతి పార్వతి, అతను నిరాకరించడం జరిగినట్టుగా సమాచారం. శనివారం ఉదయం 10 నుంచి 11 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయిన పార్వతీని వెతుక్కుంటూ వెళ్లి ప్రేమించిన యువకుడిని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.